ఎల్వోసీ అందజేత

ఫిసల్‌బండ ఇందిరానగర్‌కు చెందిన అఫాన్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.లక్ష మంజూరైనాయి. సంబంధిత ఎల్వోసీని బుధవారం కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ లబ్ధిదారు కుటుంబసభ్యులకు టోలిచౌకీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడానికి కృషి చేస్తున్నామన్నారు.

- మెహిదీపట్నం

పథకాలు అందేలా చూడాలి

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు జమాల్‌పూర్ రవీందర్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో పలు సూచనలు చేశారు.

- మెహిదీపట్నం

అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి

- 20న నులి పురుగుల నిర్మూలన దినం
- కింగ్‌కోఠి ఎస్‌పీహెచ్‌వో డాక్టర్ పద్మజ

సుల్తాన్‌బజార్, జూన్ 19 : నులి పురుగుల నిర్మూలనకు 1 నుండి 19 ఏండ్లు కలిగిన ప్రతి ఒక్కరూ అల్బెండజోల్ మాత్ర వేసుకోవాలని కింగ్‌కోఠి ఎస్‌పీహెచ్‌వో డాక్టర్ పద్మజ పేర్కొన్నారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినంను జూన్ 20న నిర్వహిస్తున్న సందర్భంగా సుల్తాన్‌బజార్ ప్రభుత్వ బాలికలు, బాలుర పాఠశాలల్లో విద్యార్థులతో కలిసి కోఠి పరిసరాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ పద్మజ ముఖ్యఅతిథిగా విచ్చేసి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నులి పురుగులు ప్రేగుల నుంచి పోషకాలు గ్రహించి అభివృద్ధి చెందే పరాన్నజీవులన్నారు. పిల్లలు ఆరుబయట పాదరక్షలు లేకుండా ఆడటం, చేతులను శుభ్రంగా కడుక్కోకుండా ఆహారాన్ని భుజించడం, బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయడం, అపరిశుభ్ర పరిసరాల వంటి వాటితో పురుగుల సంక్రమణతో వ్యాపించేందుకు అవకాశం ఉందన్నారు. నులి పురుగుల సంక్రమణతో పిల్లలలో రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి లేక పోవడం, బలహీనత, కడుపు నొప్పి, వికారం, విరేచనాలు, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. నులి పురుగులను అల్బెండజోల్ మాత్రలు వాడటం ద్వారా నియంత్రించ వచ్చని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌ఎఫ్‌పీటీసీ యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్ రెడ్డి, ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ మీనాక్షి, డాక్టర్ రమేశ్ , హెచ్.వి.నర్సుబాయి, ఏఎన్ ఎంలు జయలక్ష్మి,సుహాసిని పాల్గొన్నారు.

సుల్తాన్‌బజార్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో నులిపురుగుల నిర్మూలనపై అవగాహన ర్యాలీ ప్రారంభిస్తున్న కింగ్‌కోఠి ఎస్‌పీహెచ్‌వో డాక్టర్ పద్మజ, డాక్టర్ మనోజ్‌రెడ్డి

పూజారులకు గౌరవ వేతనం అందజేత

నియోజకవర్గంలోని పలు దేవాలయాల్లో ప్రతిరోజూ ధూపదీప నైవేద్యం సమర్పిస్తున్న పేద పూజారులకు ప్రతినెలా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గౌరవ వేతనం అందజేస్తున్న విషయం తెలిసిందే. బుధవారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈనెలకు సంబంధించి 13 మంది పూజారులకు రూ.5వేల చొప్పున రూ.65వేలు ఎమ్మెల్యే కాలేరు అందజేశారు. ఈ సందర్భంగా పూజారులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు.

- గోల్నాక

ఖాళీ ఏర్పడ్డ 25వేల టీచర్ పోస్టులను భర్తీచేయాలి

మాట్లాడుతున్న గుజ్జ సత్యం

కాచిగూడ,జూన్ 19: పీఆర్సీ రిపోర్టులో తెలిపిన విధంగా ప్రభుత్వ పాఠశాలలో రిటైర్మెంట్‌తో తెలంగాణ వ్యాప్తంగా ఖాళీ ఏర్పడ్డ 25వేల టీచర్ పోస్టులను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. బుధవారం కాచిగూడలో విలేకరులతో గుజ్జ సత్యం మాట్లాడుతూ.. ప్రభుత్వం టీచర్ పోస్టుల సంఖ్యను పెంచితే బీఈడీ, డీఈడీ చేసిన వందలాది మందికి అర్హత లభిస్తుందన్నారు. 25 ఏండ్లుగా ఎయిడెడ్ పాఠశాలల్లో 90 శాతం ఖాళీగా ఉన్న టీచర్, పీఈటీ, ఆర్ట్,క్రాఫ్ట్, డ్రాయింగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో చౌటుప్పల్ సురేశ్, పండరీనాథ్ పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీపై దాడులు నిలిపివేయాలి

సుల్తాన్‌బజార్,జూన్ 19 : తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ ఆర్ఎంపీ, పీఎంపీలపై నిర్వహిస్తున్న దాడులు నిలిపివేయాలని తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక అధ్యక్షుడు అశోక్ ఉక్కుల, కార్యదర్శి నవీన్‌కుమార్ అన్నారు. బుధవారం ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఎల్‌బీ నగర్ నుంచి కోఠి టీఎస్ఎంసీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించ తలపెట్టారు. అయితే ప్రారంభంలోనే ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులని పోలీసులు అరెస్టు చేశారు. ఇదిలా ఉండగా.. కొందరు అక్కడి నుంచి వెళ్లి కోఠిలోని తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ చైర్మన్ మహేశ్‌కుమార్‌కు వేదిక కార్యదర్శి నవీన్ కుమార్ వినతిపత్రం ఇచ్చేందుకు రాగా తీసుకోకపోతే ఇన్‌వార్డులో ఇవ్వడం జరిగిందని వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆర్ఎంపీలకు శిక్షణ ఇప్పించి గుర్తింపు కార్డులు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుత టీఎస్ఎంసీ సభ్యులు ముందస్తు సమాచారం ఇవ్వకుండా క్లినిక్‌లో రోగులు ఉన్న సమయంలో దాడులు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. డీఎంహెచ్ఎస్‌లు లేకుండా జిల్లాల్లో టీఎస్ఎంసీ నిర్వహిస్తున్న దాలను ఆపాలని వారు డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ స్థాయిలోని దవాఖానల్లో ఇంజక్షన్లు ఇస్తారని, అటువంటిది ఆర్ఎంపీలు, పీఎంపీలు ఇంజక్షన్లు ఇవ్వవద్దని టీఎస్ఎంసీ తెలపడం సరికాదన్నారు.

ఏకాపద్మ స్మారక పురస్కారం ప్రదానం

శ్రీకిరణ్ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ఏకాపద్మ స్మారక పుస్కార ప్రదానోత్సవ సభ జరిగింది. కార్యక్రమానికి విశ్రాంత ఐపీఎస్ అధికారి ఎం.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. వైద్య రంగంలో విశేష సేవలందిస్తున్న డాక్టర్ భుక్య శ్వేతకు ఏకాపద్మ స్మారక పురస్కారం ప్రదానం చేశారు. కార్యక్రమంలో పొత్తూరి పవన్‌కుమార్, బైస దేవదాసు, డాక్టర్ పి.ఎస్. దత్తాత్రేయ, పొత్తూరి జయలక్ష్మి, ఏకా నాగరాజు రామమోహనరావు, ఏకా వేంకట సంవర్ధని, శ్రీకిరణ్ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షుడు లంకా వెంకట సుబ్రహ్మణ్యం, కార్యదర్శి భాను పాల్గొన్నారు.

- ముషీరాబాద్

సీవరేజీ లైన్లకు మరమ్మతులు

మెహిదీపట్నం డివిజన్ మురాద్‌నగర్, హిల్ కాలనీ ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు సీవరేజీ లైన్లకు మరమ్మతులు చేపట్టి మురుగునీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేశారు. నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ ఆదేశాలతో ఎంఐఎం నాయకులు ఖైసర్ పనులను పరిశీలించారు.

- మెహిదీపట్నం

అబిడ్స్ : గుడిమల్కాపూర్ డివిజన్ తుల్జాభవానీ నగర్‌లో సీవరేజీ సమస్యలను తెలుసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు తూంకుంట అరుణ్ కుమార్, శోభాపాండే, దుర్గా ప్రసాద్, నర్సింగ్, అనంత్ యాదవ్‌లతో జలమండలి సిబ్బంది లక్ష్మణ్, కొమరయ్య

గుడిమల్కాపూర్ డివిజన్‌లోని మార్కండేయ నగర్‌లో జలమండలి ప్రాజెక్టు – 8లో భాగంగా సికింద్రాబాద్ ఎంపీ, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న సీవరేజీ పైపులైన్ పనులను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు దేవర వంశీ, స్థానికులు వెంకటేశ్, శ్రీధర్, రాములు, శివ్ రాజ్ యాదవ్, యాదగిరి తదితరులు.

- కార్వాన్

కలుషిత నీరు సరఫరా కాకుండా చూడాలి

డివిజన్‌లో కలుషిత నీరు సరఫరా కాకుండా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముఠా జైసింహ అధికారులను కోరారు. బుధవారం కవాడిగూడ డివిజన్ మసీదు వద్ద కలుషిత నీరు వస్తుందని స్థానికుల విజ్ఞప్తి మేరకు బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యాం యాదవ్ ఆధ్వర్యంలో ఆయన సందర్శించి పరిశీలించారు. జలమండలి సెక్షన్ మేనేజర్ ప్రసాద్ బాబుతో జైసింహ మాట్లాడారు.

- కవాడిగూడ

వన్మిక సుదర్శన్ అరంగేట్రం

రవీంద్రభారతి, జూన్ 19 : నాట్యగురు మంజుల రామస్వామి మనుమరాలు వన్మిక సుదర్శన్ తన అభినయంతో కళాప్రియులను అలరించింది. బుధవారం సాయంత్రం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో శ్రీరామ నాటక నికేతన్ ఆధ్వర్యంలో వన్మిక సుదర్శన్ భరతనాట్య ఆరంగేట్రం చేశారు. బోయినపల్లిలోని పల్లవి మోడల్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న వన్మిక సుదర్శన్ భరతనాట్యం పరీక్షలు మధ్యమ, ప్రథమం వరకు నాలుగు స్థాయిల్లో ఉత్తీర్ణత సాధించింది. జీ 20 సమ్మిట్‌లో హెరిటేజ్ షోకేస్ ఈవెంట్లో పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, దేశవ్యాప్తంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో సహకారం అందించింది. అంగికం అంతర్జాతీయ భరతనాట్య పోటీలో మొదటి బహుమతి సాధించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ప్రభుత్వ సలహాదారుడు కె.వి.రమణాచారి, తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ అలేఖ్య పుంజాల, సినీ డైరెక్టర్ నాగ్‌అశ్విన్, రేణు చక్రవర్తి, కెప్టెన్ షోమాసూర్ విచ్చేశారు.

స్కిల్ బేస్డ్ కోర్సులు ప్రారంభం

సుల్తాన్‌బజార్, జూన్ 19 : విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ విద్యా సంవత్సరం నుంచి స్కిల్ బేస్డ్ కోర్సులను ప్రవేశ పెట్టడం జరిగిందని ఇందిరాప్రియదర్శిని ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వరలక్ష్మి బుధవారం ఓ ప్రకటన లో పేర్కొన్నారు. 2024 – 25కు గాను స్వయం ప్రతిపత్తి కళాశాలలో బీబీఏ అండ్ బీబీఏ ఈ కామర్స్ స్కిల్ బేస్డ్ కోర్సులకు గాను దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. మార్కెట్ ఓరియంట్‌లో భాగంగా విద్యార్థులు చదువుతూ లేదా చదువు పూర్తి కాగానే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా కోర్సులను రూపొందించారన్నారు. ఈ కామర్స్ కోర్సు వల్ల నైపుణ్యాన్ని నేర్పించడమే కాకుండా బీబీఏ ఈ కామర్స్ వారికి 6వ సెమిస్టర్‌లో అప్రెంటిస్‌షిప్ ఉంటుందని తెలిపారు. కోర్సుల్లో శిక్షణ పూర్తయిన విద్యార్థులు క్యాంపస్ సెలక్షన్‌లో ఉద్యోగాలు పొందుతారని అన్నారు. బీబీఏ, ఈ కామర్స్ కోర్సు లలో 60 సీట్లు ఉన్నాయని దోస్త్ మూడో ఫేజ్ డ్రైవ్ 19వ తేదీ నుంచి దరఖాస్తులు ప్రారంభమయ్యాయని తెలిపారు. కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులు దరఖాస్తు చేసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జగదాంబిక ఎల్లమ్మ ఆలయం హుండీ లెక్కింపు



గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మ ఆలయం హుండీని బుధవారం దేవాదాయశాఖ అధికారులు లెక్కించారు. రెండు నెలలకు కలిసి హుండీ ఆదాయం రూ.59,049 వచ్చిందని ఈవో శ్రీనివాస రాజు తెలిపారు. అనంతరం జగదాంబిక ఎల్లమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. జూలై 7న ప్రారంభం కానున్న ఆషాఢ బోనాలకు ఏర్పాట్లు చేస్తున్నామని, ఆలయ ప్రాంగణానికి బ్రాస్ మెరుగులు అద్దడానికి పనులు జరుగుతున్నాయని ఈవో తెలిపారు. కార్యక్రమంలో ఆలయ పూజారి సర్వేశ్, బోనాల కులవృత్తుల సంఘం అధ్యక్షుడు బి.సాయిబాబాచారి, మహంకాళి ఆలయ పూజారి సురేశ్ చారి, ప్రసాద్ పాల్గొన్నారు.

- మెహిదీపట్నం

ఎంఈడీ పరీక్షా తేదీల మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 19: ఓయూ పరిధిలోని ఎంఈడీ పరీక్షా తేదీలను మార్చినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. 24, 26 తేదీల్లో జరుగనున్న ఎంఈడీ మొదటి సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేసినట్లు చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెల 1, 3 తేదీల్లో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఇతర వివరాలకు www. osmania. ac.inలో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

రివాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. బీఈడీ మూడో సెమిస్టర్ రెగ్యులర్, బీపీఈడీ, డీపీఈడీ మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ ఫలితాలను విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మెమోలను మూడు వారాల తర్వాత సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఫలితాలపై రివాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పున చెల్లించి, వచ్చే నెల 1లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ.200 అపరాధ రుసుంతో 3 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి వచ్చే నెల 3లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania. ac.inలో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

కాచిగూడ : రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి (35) యాకత్‌పుర – ఉప్పుగూడ రైల్వే స్టేషన్ల మధ్య బుధవారం పట్టాలు దాటుతుండగా రైలు ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. మృతిడి ఒంటిపై బుడిద రంగు చొక్క, నలుపు ప్యాంట్ ఉందని,ఎత్తు 5.5 ఉన్నటు తెలిపారు. మృతుడి వివరాల కోసం 8143807592లో సంప్రదించాలని కోరారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

ముందస్తు అరెస్ట్.. విడుదల

కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో అరెస్ట్ అయిన బీసీ నాయకులు

కాచిగూడ,జూన్ 19 : నీట్ పరీక్ష అవకతవకలపై విచారణ జరిపి, పరీక్ష రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని ర్యాలీ నిర్వహించడానికి వెలుతున్న బీసీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి .. సొంత పూచికత్తుపై విడుదల చేశారు. వివరాల్లోకి వెళితే.. ఎన్‌టీఏను రద్దు చేయాలని నీట్ విద్యార్థులకు మద్దతుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడానికి వెలుతున్న బీసీ నాయకులను బుధవారం కాచిగూడ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి నేతృత్వంలో శాంతి భద్రతలకు విఘాతం కల్గుకుండా ముందు జాగ్రత్త చర్యలో భాగంగా బుధవారం అరెస్ట్ చేశారు. కాచిగూడ పోలీస్ స్టేషన్‌కు తరలించి, సాయంత్రం సొంత పూచికత్తుపై విడుదల చేసినట్లు కాచిగూడ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో కోట్ల శ్రీనివాస్,నందగోపాల్, జయంతిగౌడ్ ఉన్నారు.

తప్పిపోయిన వృద్ధురాలు.. కుటుంబ సభ్యులకు అప్పగింత

తప్పి పోయిన వృద్ధురాలి ఆచూకీ కనిపెట్టి వారి కుటుంబ సభ్యులకు చిక్కడపల్లి పోలీసులు అప్పగించారు. చిక్కడపల్లి సీఐ సీతయ్య తెలిపిన వివరాల ప్రకారం.. విద్యానగర్‌కు చెందిన మీసాల మరియమ్మ 15 న ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై మానిక కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి ఆచూకీ కనిపెట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మోనికను సీఐ సీతయ్య అభినందించారు.

- చిక్కడపల్లి

తాళాలు పగులగొట్టి .. బంగారు ఆభరణాలు చోరీ

మెహిదీపట్నం, జూన్ 19 : బక్రీద్ సెలవు ఉండటంతో బంధువుల ఇంటికి వెళ్లి వచ్చే సరికి ఇంటి తాళాలు పగుల గొట్టి చోరీ అయిన ఘటన లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రశాంత్‌నగర్‌లో నివసించే తేజ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. బక్రీద్ రోజున సెలవు ఉండటంతో సికింద్రాబాద్‌లోని బంధువుల ఇంటికి కుటుంబసభ్యులతో కలిసి వెళ్లారు. రాత్రి ఇంటికి తిరిగి వచ్చేసరిగి తాళాలు పగుల గొట్టి ఇంట్లో ఉన్న 8 తులాల బంగారు ఆభరణాలను దొంగిలించారు. దీనిపై పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ ప్రారంభించారు.

సెల్‌ఫోన్ దొంగల అరెస్టు

కాచిగూడ, జూన్ 19: జల్సాలకు అలవాటుపడి సెల్‌ఫోన్ దొంగతనాలు చేస్తున్న ఇద్దరిని కాచిగూడ రైల్వే పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. సికింద్రాబాద్ రైల్వే డీఎస్పీ జావేద్, రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప కథనం ప్రకారం.. బోరబండకు చెందిన ఆజాద్ ఖాన్(40), సరూర్‌నగర్‌కు చెందిన పఠాన్ వసీంఖాన్ (33) కలిసి రద్దీగా ఉన్న ప్రాంతాలను ఎంచుకొని సెల్ ఫోన్లను దొంగిలిస్తున్నారు. వాటిని విక్రయించగా వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో కూడా నిందితులు దొంగతనాలు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. కాచిగూడ రైల్వేస్టేషన్‌లో బుధవారం అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారించగా చేసిన నేరాలను ఒప్పుకున్నారు. వీరి వద్ద నుంచి ఆరు లక్షల విలువ చేసే ఏడున్నర తులాల బంగారు ఆభరణాలు, ఒక సెల్‌ఫోను స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు.

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఫిషర్‌మెన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.

- అబిడ్స్

రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా గాంధీభవన్‌లో కాంగ్రెస్ నాయకులు ఆర్ఏ వినోద్ కుమార్, ఆంథోని, పురుషోత్తం, మాణిక్ ప్రభు, విజయ్ కేక్ కట్ చేశారు.

- సుల్తాన్‌బజార్

జాబ్ మేళా..

మాదాపూర్‌లోని శ్రీ సాయిగార్డెన్ ఫంక్షన్ హాల్లో డెక్కన్ బ్లాస్టర్స్, సిద్దు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత జాబ్ మేళాలో ఉద్యోగం పొందిన వారికి నిర్వాహకులు నియామక పత్రం అందజేశారు.

- అబిడ్స్

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT CHEVELLA
IA No: 788 of 2022
in
OS.NO. 266 of 2022
BETWEEN:
Mohd. Naseeruddin& Others
....Petitioner/ Plaintiffs
AND
Gulam Samdani and Another
...Respondent/Defendants
To,
Syed Mahboob Pasha S/o Late Syed Abdul Ghani Aged about 50 years, R/o H.No. 9-8-122, Kumar Wadi, Golkonda, Hyderabad-500008.
Please take the notice, that the above named plaintiff herein filed a suit for perpetual injunction against you before the Hon'ble Junior Civil - Judge, Chevella through OS.NO. 266 OF 2022, in respect of plaint schedule described suit land bearing in Sy No. 236/6 admeasuring of 1 acre 2 guntas or equalent to 0.42 hectors situated at Qutubuddinguda Village, earlier chinnamangalaram Village Gram Panchayat, Moinabad Mandal, Ranga Reddy District and this Hon'ble court issued the notices and summons to you and the same were send to your addresses, but you are not received the same and avoided to take the said summons and notices. But the above said suit is posted on 09-07-2024 for your appearance along with your counter and written statement or if any.
Therefore, please to attend/present in this suit on: 09-07-2024 before the Hon'ble Junior civil judge court, At Chevella at 10.30 am either in personally or with your advocate, failing which the matter will be heard and decided in your absence by this Hon'ble court as per the available material papers/documents in record.
Hence this notice.
(By Order of the Court)
Sd/- S. Raghunath Reddy,
Advocate,
R J Tower, Near Suncity Bus Stop, Suncity, Hyderabad. 9948344621